క్లుప్తంగా

అమ్మవారి ఆశీస్సులతో అందరికి మంచి జరగాలి


రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: జగన్మాత అయిన దుర్గాదేవి ఆశీస్సులతో అందరికి మంచి జరగాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంత్రి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. రైతులు, వ్యాపారులు, కార్మికులు అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

దసరా శుభాకాంక్షలు


ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : బనగానలపల్లె నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు అష్టఐశ్వర్యాలతో పసిడి పంటలతో తులతూగాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే కాటసాని కోరారు. దసరా పర్వదినాన్ని ప్రతి కుటుంబం ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు.

బీమా సాయం అందజేత


నగదు అందజేస్తున్న చలంరెడ్డి

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన దూదేకుల దస్తగిరి ట్రాక్టర్ ప్రమాదంలో శనివారం మరణించాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి పరామర్శించారు. మృతుడికి వైఎస్సార్ ప్రమాద బీమా రూ. 5లక్షలు వర్తిస్తుందని చైర్మన్ తెలిపారు. తక్షణ సాయంగా రూ.10 వేలను మృతుని భార్య వన్నూర్‌బీకి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి, నిరంజన్, నాగరాజు, రామనాయుడు, సాయి కిరణ్ పాల్గొన్నారు.

నివాళి

డోన్ రూరల్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్ఆర్ శంకరన్ జయంతి సందర్భంగా సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కిలెనిన్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఎస్ఆర్ శంకరన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏపీజీఎప్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోటారాముడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, బొంతిరాళ్ళ సర్పంచ్ రవిమోహన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పూర్వ విద్యార్థుల బృందం

కొలిమిగుండ్ల: పూర్వ విద్యార్థులు దాదాపు 16 యేళ్ల తర్వాత ఒక చోట కలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లెలోని ఆదర్శ హైస్కూల్‌కు చెందిన 2006-07 పదో తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. స్థానికంగా, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకేవేదిపై చేరారు. అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

బేతంచెర్ల: పట్టణంలో నూతనంగా ఏర్పాటైన ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు దసరా పండుగ సందర్భంగా ఆదివారం పేదలకు నిత్యావసర సరుకులను వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు వెంకటేష్, దాదా, ఖలిందర్, హుస్సేన్, దివాన్, మున్నా, సిద్దిక్, జాకీర్, రమేష్ పాల్గొన్నారు.

సింహ గర్జనను జయప్రదం చేయాలి


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: గుంటూరులో ఈ నెల 29న నిర్వహించ తలపెట్టిన దూదేకుల సింహగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంజామల మండల ఉపాధ్యక్షుడు చిన్నబాబు, దూదేకుల సంఘం జిల్లా నాయకులు సోమశేఖర్, దస్తగిరి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మార్కెట్‌యార్డు రైతు విశ్రాంతి భవనంలో సింహగర్జనకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ దూదేకులు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా వెనుబడి ఉన్నారన్నారు. ఐకమత్యంగా ఉండి రాబోయే రోజుల్లో అన్ని హక్కులను సాధించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఉసేని, చిన్నదస్తగిరి, న్యాయవాదులు ప్రేమ్‌నాథ్, శ్రీనివాసులు, డీసీ ఉసేన్, భాస్కర్‌బాబు, దస్తగిరి, బాబయ్య, గాంధీబాబు, తదితరులు పాల్గొన్నారు.


కోవెలకుంట్ల : మహిషాసుర మర్దినిదేవి అలంకారంలో అమ్మవారు


సంజామలలో శ్రీ దుర్గా దేవి అలంకారంలో అమ్మవారు


కోవెలకుంట్లలో దుర్గాదేవి అలంకారంలో మారెమ్మ అమ్మవారు


ప్యాపిలి: దుర్గమ్మ ఆలయంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు


డోన్ టౌన్ : దుర్గాదేవి అలంకరణలో వాసవీమాత

జగన్మాతా.. కరుణించు..!


బేతంచెర్ల : వాసవీ మాత పూలమాలను రూ.46 వేలకు దక్కించుకున్న సూర్య బళ్లాని దంపతులు

కోవెలకుంట్ల: దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. దుర్గాష్టమిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లోని ఆలయాల్లో కొలువైన అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రం కోవెలకుంట్లలో మారెమ్మ ఆలయంలో వెలసిని అమ్మవారు మహిషాసురమర్దినిదేవి అలంకారంలో కొలువయ్యారు. పట్టణానికి చెందిన భూమా పుల్లయ్య, విజయకుమారి, భూమా సుబ్రహ్మణ్యం, వరలక్ష్మిదేవి దంపతులు పూజలకు ఉభయదారులుగా వ్యవహరించారు. మండల కేంద్రం బేతంచెర్ల వాసవీమాత ఆలయంలో వెలసిన అమ్మవారు ఆదివారం సంతాన లక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేదపండితులు సాయి కిరణ్, పవన్ కుమార్ శర్మ శాస్త్రోకంగా చండీ హోమం నిర్వహించారు. అందరికీ మంచి జరగాలని అకాంక్షించారు. వాసవీ మాత పూలమాలను వేలం పాట నిర్వహించగా సూర్య బళ్లాని దంపతులు రూ. 46 వేలకు దక్కించుకున్నారు. కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయినపేటలోని వాసవీ కన్యాక పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా, అంకిరెడ్డిపల్లెలోని గీతాశ్రమంలో రాజరాజేశ్వరి దేవి మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రం సంజామలతోపాటు, నొస్సం గ్రామంలో కొలువైన అమ్మవారు ఆదివారం శ్రీ దుర్గా దేవి అలంకరణలో దర్శనిమిచ్చారు. మండల కేంద్రం ప్యాపిలిలోని శ్రీమత్కన్యకా పరమేశ్వరి ఆలయం, దుర్గమ్మ ఆలయాల్లో కొలువైన అమ్మవార్లు ఆదివారం మహిషాసుర మర్దని అలంకరణలో దర్శనమిచ్చారు. మండల కేంద్రం డోన్ పాతపేట అమ్మవారిశాలలో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరి వాసవీ మాత శ్రీకనకదుర్గాదేవీగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్రికె హరికిషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


కొలిమిగుండ్ల: తిమ్మనాయినపేటలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు


బేతంచెర్ల: చండీ హోమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


డోన్ టౌన్ : దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

చౌడేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్న కాటసాని కుంటుంబ సభ్యులు


చౌడేశ్వరిదేవి అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కుటుంబ సభ్యులు

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారిని ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కాటసాని, ఆయన సతీమణి కాటసాని జయమ్మ దంపతులతోపాటు వారి కుమారుడు యువనేత కాటసాని ఓబులరెడ్డి దంపతులకు ఈఓ రామానుజన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మహాగౌరి అలంకారంలో కొలువైన అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో పాటు కుటుంబ సభ్యులను సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు తులసిరెడ్డి, పీఆర్ మురళీరెడ్డి, వడ్డెరమణ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న పాణ్యం ఎమ్మెల్యే

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆదివారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆయన కుమారుడు కాటసాని శివనరసింహారెడ్డి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఈఓ రామానుజన్,అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని శివనరసింహారెడ్డిని పూలమాల, దుశ్శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు తులసిరెడ్డి, పీఆర్ మురళిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి పూర్ణ కుంభంతో స్వాగతం పలుకుతున్న ఈఓ, అర్చకులు

2న చౌడేశ్వరి ఆలయంలో బాలాలయం ఏర్పాటు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో నవంబరు నెల 2న చౌడేశ్వరి ఆలయంలో బాలాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని, 2024 ఫిబ్రవరిలో కుంభాభిషేకం కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం చౌడేశ్వరి ఆలయం వద్ద ఈవో రామానుజన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడారు. బాలాలయం ఏర్పాటు నేపథ్యంలో అమ్మవారి మూలవిరాట్ దర్శనం ఉండదని, ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి దర్శనం భాగ్యం కల్పించడం జరుగుతుందని, ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు. కుంభాభిషేకం అనంతరం భక్తులకు ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్ దర్శనం భాగ్యం కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బాలాలయం ఏర్పాటుపై గ్రామస్తులు, భక్తుల, తొగట వీరక్షత్రియుల అభిప్రాయాలు స్వీకరించారు. కార్యక్రమంలో తొగటవీరక్షత్రియ సంఘం సభ్యులు పల్ల శేషయ్య, పెద్దలు పీఆర్ మురళీమోహన్‌రెడ్డి, పీఎల్ తులసిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దశరథరామిరెడ్డి తదితరగ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యం

డోన్ : విద్యార్థుల్లోని ప్రతిభ పాటవాలను వెలికితీసి ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని డీఈఓ సుధాకర్‌రెడ్డి, మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు రేగటి రాజశేఖర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మాజీ ఎంపీపీ రేగటి రామక్రిష్టారెడ్డి, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించిన విద్యార్థులను మట్టిలో మాణిక్యాలు అనే కార్యక్రమం ద్వారా సత్కరించారు. డీఈఓ సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మినారాయణ, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు మల్లెంపల్లె రామచంద్రుడు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మన విద్యార్థులు విద్య పరంగా అత్యున్నత ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు - నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చివేశారన్నారు. పేదరికంతో ఏ చిన్నారి చదవుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, ఫీజు రీఎంబర్స్‌మెంట్ వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మండలంలోని 22 ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను డీఈఓ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రేగటి రామక్రిష్టారెడ్డి, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, ఎంఈఓ 2 రాజేశ్వరి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా విభాగం బీసీ సెల్ అధ్యక్షుడు పోస్టుపసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్‌హుసేన్, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, కౌన్సిలర్ మల్లికార్జునరెడ్డి, నాయకులు దొరపల్లె చిరంజీవి, తోపిరెడ్డి క్రిష్టారెడ్డి, బద్దల నాగరాజు, ఆర్ఈ రాజవర్దన్, ఎంపీడీఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను సత్కరించిన డీఈఓ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి

స్నేహితుడి కుటుంబానికి చేయూత

- పిల్లల పేరున రూ. 2.50 లక్షల డిపాజిట్


ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను అందజేస్తున్న స్నేహితుల బృందం

కోవెలకుంట్ల: తమతోపాటు కలిసి చదువుకున్న మిత్రుడి కుటుంబం ఆపదలో ఉండడంతో స్నేహితులు కొండంత అండగా నిలిచారు. కోవెలకుంట్ల మండలం జోళదరాశి గ్రామానికి చెందిన శివశంకర్ 2021లో గుండెపోటుతో మృతి చెందాడు. అంతకుముందు ఏడాది అతని భార్య అనారోగ్యంతో మృత్యువాత పడింది. వీరికి కుమారుడు, కుమార్తె సంతానం. వృద్ధులైన అబ్బ పెద్దలింగమయ్య, జేజి ప్రభావతమ్మ పిల్లల పోషణ భారాన్ని మీదేసుకున్నారు. విషయం తెలుసుకున్న శివశంకర్ స్నేహితులు అండగా నిలిచారు. తమ స్నేహితుల వాట్సాప్ గ్రూపుల్లో ఫండ్ రైజింగ్ కార్యక్రమాన్ని చేపట్టి రూ. 2.50 లక్షలు సేకరించారు. ఈ మేరకు రూ. 2 లక్షలు శివశంకర్‌కుమార్తె పేరున, రూ. 50 వేలు కుమారుడి పేరున కోవెలకుంట్ల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ డిపాజిట్‌కు సంబంధించిన బాండ్లను ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

భక్తి శ్రద్ధలతో ఆయుధ పూజలు

డోన్ టౌన్ : దసరా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో భక్తి శ్రద్ధలతో అయుధ పూజలు నిర్వహించారు. వాహనాలు, అయుధాలు, వాహనాలకు పూజలు చేశారు. ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో డీఎం శశిభూషణ్ ఆధ్వర్యంలో అయుధ పూజ నిర్వహించారు. అదేవిధంగా విద్యుత్ డీఈఈ ప్రసాద్‌రెడ్డి, ఏడీ రమణారావు, ఏఈ నాగేశ్వరరెడ్డి, జేఈలు నాగరాజు, శివ, కుషధరావు తదితరులు సిబ్బందితో కలిసి ఆయుధ పూజలు నిర్వహించారు.

డోన్ : దసరా ఉత్సవాలను ఆదివారం పట్టణంలోని పేరంటాలమ్మ గుడి వద్ద ఉన్న పంప్‌హౌస్‌లో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో అయుధ పూజ నిర్వహిచారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రసూల్, ఏఈ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.


ఆర్టీసీ డిపోలో పూజలు చేస్తున్న దృశ్యం

ప్యాపిలి: విజయదశమి వేడుకల్లో భాగంగా మండల ప్రజలు ఆదివారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. వివిధ వృత్తులవారు వారి పనిముట్లకు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు.


ఆయుధ పూజ నిర్వహిస్తున్న రాజేష్


ఆయుధ పూజలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ

25 నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని గొర్విమానుపల్లె సచివాలయం పరిధిలో 25,26 తేదిల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి ఆదివారం తెలిపారు. 25న ఉదయం 8గంటల నుంచి గొర్విమానుపల్లె, 26న గొర్విమానుపల్లెతో పాటు కొండమీదపల్లెలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తారన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లో తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామమోహన్ చెప్పారు. కోవెలకుంట్ల, కలుగొట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల కింద జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, రేవనూరు, కలుగొట్ల, కొప్పెర్ల ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. గుళ్లదూర్తి సబ్ స్టేషన్ పరిధిలోని పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు ఫీడర్లకు సంబంధించి ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని వివరించారు.

సంజామల: మండలలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటిపూట వేళల్లో ఏడు గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు విద్యుత్ ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. సంజామల, ఆకుమల్ల, పేరుసోముల, నొస్సం విద్యుత్ సబ్ స్టేషన్ల ఫీడర్ల పరిధిలోని విద్యుత్ సరఫరా వేళలను వివరించారు. ఆల్వకొండ, ముక్కమల్ల, రెడ్డిపల్లె, వసంతాపురం, కమలపూరి, ముదిగేడు, ఎగ్గోని, కానాల, అక్కంపల్లె, గిద్దలూరు, లింగందిన్నె, రామిరెడ్డిపల్లె మంగపల్లె, ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 6 నుంచి సాయంత్రం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఏఈ వివరించారు.

బాలిక అదృశ్యం

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని కైప గ్రామానికి చెందిన మైనర్ బాలిక కోగిల కీర్తి మిస్సింగ్ అయినట్లు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామాంజనేయరెడ్డి ఆదివారం తెలిపారు. కొగిల సుధాకర్ కూతురు కీర్తి ఈ నెల 20వ తేదీ నుంచి కనిపించడం లేదని, బంధువులు, స్నేహితుల వద్ద విచారించిన ఆచూకి తెలియక పోవడంతో ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. పట్టణ శివారులోని కుందూనది సమీపంలో ముళ్ల పొదల్లో పేకాట ఆడుతుండగా సెబ్ అధికారులు దాడి చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ. 7,080, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి


బహుమతులను అందజేస్తున్న కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లె రూరల్ : క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని, జయ అపజయాలను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ నేత కాటసాని ఓబులరెడ్డి సూచించారు. స్థానిక పెండేకంటి ఇండోర్ స్టేడియంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెద్దకుమారుడు దివంగత కాటసాని నాగార్జునరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. విజేతలకు కాటసాని ఓబులరెడ్డి నగదు బహుమతులు అందజేశారు. జనరల్ కేటగిరి విభాగంలో వరుసగా కర్నూలుకు చెందిన సమ్మద్ అండ్ పార్టనర్ టీం, బనగానపల్లె మనోహర్ అండ్ పార్టనర్ టీం, ఆళ్లగడ్డకు చెందిన రమణ అండ్ సురేంద్ర టీ ం, ఎమ్మిగనూరుకు చెందిన రామకృష్ణ అంగ్ జగదీష్ టీంలు దక్కించుకున్నాయి. విజేతలకు వరుసగా రూ.10,116, రూ. 7,116, రూ.5,116 మెమొంటోలను అందజేశారు. అలాగే 40 ప్లస్ విభాగంలో వరుసగా ఎమ్మిగనూరుకు చెందిన రామకృష్ణ అండ్ జగదీష్ టీం, నంద్యాలకు చెందిన బాషా అండ్ పార్టనర్ టీం, కర్నూలుకు చెందిన సమ్మద్ అండ్ శ్రీనివాసులు టీం, నంద్యాలకు చెందిన సతీష్ అండ్ పుల్లయ్య టీఎంలు దక్కించుకున్నాయి. విజేతలకు వరుసగా రూ.6,116, రూ.5,116, రూ.4116లు మెమొంటోలను కాటసాని ఓబులరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,భుజంగరావు,హరి,శేఖర్,డాక్టర్ రవి కుమార్, బీసీ సంఘం నాయకులు శ్రీరాములు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో సృజనాత్మకత


పోస్టర్లు విడుదల చేస్తున్న ఎంపీపీ, డీఈఓ

డోన్ టౌన్ : పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం, సృజనాత్మకత పెరుగుతుందని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, డీఈఓ సుధాకర్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యంశెట్టి అన్నారు. స్థానిక రోడ్లు భవనాలశాఖ నూతన అతిథి గృహంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ వాల్ పోస్టర్లను ఆదివారం విడుదల చేశారు. అనంతరం మాణిక్యంశెట్టి మాట్లాడుతూ నవంబర్ 10న పాఠశాల స్థాయిలో, 30న మండల స్థాయిలో, డిసెంబర్ 17న జిల్లా స్థాయిలో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జెవీవీ నాయకులు లతీఫ్, రామమూర్తి, వెంకటసుబ్బారెడ్డి, హెచ్ఎంలు రామనర్సప్ప, సురేష్‌బాబు, పద్మావతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, మౌలాలీ తదితరులు పాల్గొన్నారు.